TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 134 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.08.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్దమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుత ఏర్పాట్లను పూర్తిచేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కుపైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. విశ్వవా ప్తంగా పేరెన్నిక గల కంపెనీల నుంచి యాజ మాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతు న్నాయి. అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలిరానున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రారంభసభకు రెండువేల మంది దేశ, విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. సమ్మిట్‌లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా–టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్పైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమి జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్–షా, తదితరు లు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం వైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి అతిథులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చే అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీతో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గుడోలు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరి కీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటకా లతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండి పోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేటకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నా రు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్‌శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్‌లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలా లతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్‌ను కూడా అతిథులకు అందించనున్నారు.

## గోవాలో ఘోరం



గోవా :అమృత్ తెలంగాణ: దేశంలో సంస్కృతి, సాంప్రదాయం పాటించటంలేదని హిందూత్వమూకలు రెచ్చిపోతు న్నారు. అలాంటి నిబంధనలు, ఆంక్షలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మచ్చుకైనా కనిపించవు. తాజాగా బీజేపీ పాలిత రాష్ట్రమైన గోవాలో ఘోరం జరిగింది. నైట్‌క్లబ్‌లో మత్తు ,చిందుల్లో మునిగి తేలిన వారి ప్రాణాలను హరించింది. రెప్పపాటులో అగ్నికీలల్లో చేసిన ఆర్తనాదా లు కాస్తా అరణ్యరోదనలా మారాయి. అమాంతంగా 25 మందిని అగ్గి మింగేయటంతో.. వారంతా మాంసం ముద్దల్లా మారిపోయారు.ఆ నైట్‌క్లబ్‌లో కనీస భద్రతాచర్యలు లేని తేలింది. దీన్ని బట్టి చూస్తే ప్రజల ప్రాణాలంటే బీజేపీ పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో స్పష్టమవుతోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన దర్యాప్తు చర్యలు ఉపక్రమించటం కామన్ అయిపోయింది.

ఏం జరిగిందంటే..?

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవా రాజధాని పానాజీకి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్పోరా గ్రామంలోని పర్యాటక కేంద్రం బగా బీచ్ సమీపంలో గల బిర్చ్ బై రోమియో లేన్ క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో 25 మంది మృతి చెందారు. వీరిలో నలుగురుని పర్యాటకులు, 14 మంది స్టాఫ్ మెంబర్స్‌గా గుర్తించారు. మిగతా ఏడుగురి వివరాలు తెలియాల్సి ఉన్నది. మరో ఆరుగురుకి గాయాలయ్యాయి. వారికి ఆస్పత్రిలో చికిత్స అందుతున్నది. అగ్ని ప్రమాద ఘటనకు గల కారణం ఇంకా పూర్తి స్పష్టంగా తెలియలేదు. అయితే సిలిండర్ పేలుడు జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా చెప్తున్నారు. మొదటి అంతస్తులో డ్యాన్స్ ఫ్లోర్ వైపు నుంచి మంటలు మొదలయ్యాయని కొంత మంది ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మృతుల కుటుంబీకులు ఆర్తనాదాలతో ఆస్పత్రుల్లోని మార్చురీల వద్దకు చేరుకున్నారు. వీకేండ్‌కు వెళ్లి ప్రాణాలు కోల్పోయారంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.

చేతులు కాలాక..

ఈ ప్రమాదానికి సిలిండర్ పేలుడు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ఘటనపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. నైట్‌క్లబ్ యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదైందని గోవా సీఎం తెలిపారు. వారిపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందనీ, క్లబ్ మేనేజర్‌తో పాటు మరికొందరు ఇప్పటికే అరెస్ట్ అయ్యారని వివరించారు. క్లబ్‌కు సరైన ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని ప్రాథమిక విచారణలో తేలినట్టు చెప్పారు. నిబంధనలు ఉ ల్లంఘించిన క్లబ్ యాజమాన్యం మాత్రమే కాకుండా.. అనుమతులిచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రపతి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన మోడీ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుం బాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ. 50 వేల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. అగ్నిప్రమాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులు కుటుంబా లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ ఘటన ప్రమాదం మాత్రమే కాదనీ, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల జరిగిన ప్రభుత్వ నేరపూరిత వైఫల్యం (క్రిమినల్ ఫెయిల్యూర్) అని వివరించారు. ఈ ఘటనలో స్పష్టమైన, పారదృక విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

## శాసనసభ నిబంధనలకు తిలోదకాలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: శాసన సభ నిబంధనలకు స్పీకర్ తిలోదకాలిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు బహిరంగ లేఖ రాశారు. శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడం,రూల్ 12 ప్రకారం అవసరమైనన్ని రోజులు సభను నిర్వహించడం లేదని పేర్కొన్నా రు. సరైన కారణాలు లేకుండా సభను తరచుగా వాయిదా వేయడం, జీరో అవర్ నిర్లక్ష్యం, ప్రశ్నోత్తరాల సమయాన్ని కుదించడం లాంటి చర్యల ద్వారా సభ్యుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. రెండేండ్లు గడిచినా అసెంబ్లీలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయలేదన్నారు. ఎస్టిమేట్స్ కమిటీ చైర్మెన్ రాజీనామా చేసినప్పటికీ, తిరిగి ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. డిప్యూటీ స్పీకర్‌ను ఎందుకు నియమించలేదని లేఖలో ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడమే అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఏడాదికి కనీసం 30 రోజులు అసెంబ్లీ నిర్వహించాలనీ, ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ నిర్వహణను సరిదిద్దాలనీ, అన్–స్టార్డ్ ప్రశ్నలకు గడువులోగా సమాధానాలు ఇవ్వాలనీ, .అన్ని హౌస్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. అలాగే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలనీ, ప్రివిలేజ్ కమిటీని పునరుద్ధరించి పెండింగ్ అంశాలను పరిష్కరించాలనీ, సభలో నిబంధనలు, హుందాతనాన్ని పాటించాలనీ, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై రాజ్యాంగం, చట్టం తోపాటు న్యాయస్థానాల తీర్పులకు అనుగుణంగా వెంటనే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇండిగో కీలక ప్రకటన




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దు సంక్షోభంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల టికెట్ల సొమ్ము రీఫండ్‌లపై ఇండిగో కీలక ప్రకటన చేసింది. ప్రయాణికులకు సాధ్యమైనంత త్వరగా ఈ చెల్లింపులు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపింది. ఇండిగో విమానల రద్దు సంక్షోభానికి సంబంధించి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమైనట్లు వెల్లడించింది. సమస్యకు కారణమైన అంశాలపై చర్చలు జరిపినట్టు తెలిపింది. సీఈవో, బోర్డు సభ్యులు కలిసి క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. సంక్షోభం నుంచి బయటపడటంతో పాటు ఇండిగో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ఈ గ్రూప్ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఇదే క్రమంలో సంక్షోభ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు అండగా ఉండేందుకు

ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించింది. రద్దయిన విమానాలకు సంబంధించిన రీఫండ్‌లు, రీషెడ్యూలింగ్‌లపై మినహాయింపులు ఇచ్చేందుకు బోర్డు సభ్యులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని పేర్కొంది.

## హైదరాబాద్‌లోని రోడ్లకు ట్రంప్, రతన్ టాటా పేర్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నగరంలోని రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పేర్కొన్నారు. రావిర్యాల నుంచి ఫ్యూచర్‌సిటీ రోడ్డుకు రతన్ టాటా, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ ఎవెన్యూగా పేరు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు కేంద్రం, అమెరికా రాయబార కార్యాలయానికి ప్రభుత్వం లేఖలు రాసింది. ఐటీ కారిడార్‌లో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది.







## గ్లోబల్ సమ్మిట్.. అంతా సిద్ధం..ఫొటోలు

# సత్ఫలితాలు ఇస్తున్న షీ టీం అవగాహన కార్యక్రమాలు.

**షీ టీం అవగాహనతో రెండు బాల్యవివాహాల నిలిపివేత.**
**మావల మండలంలో జరిగిన ఘటన.**
**షీ టీం సభ్యులకు స్వచ్ఛందంగా సమాచారం అందజేస్తున్న విద్యార్థులు**
**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**
**షీ టీం ఇన్చార్జ్ బి సుశీల.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం ఉదయం ఆదిలాబాద్ షీ టీం బృందం మావల మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు బాల్య వివాహాలపై, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, విద్యార్థినుల పట్ల జరుగు అఘాయిత్యాలపై, అవమానాలపై, వేధింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆదిలాబాద్ షీ టీం బృందం ప్రతీ రోజు జిల్లాలోని హాట్ స్పాట్స్ లు మహిళల పట్ల జరుగు నేరాలను అదుపు చేస్తూ, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలను సందర్శిస్తూ యువతులకు మహిళలకు విద్యార్థినిలకు నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తుంది. ఇందులో భాగంగానే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఒక పాఠశాల లో అవగాహనలో విద్యార్థులకు తమ పాఠశాల స్నేహితురాలు ఇద్దరూ విద్యార్థులకు బాల్యవివాహాలు నిశ్చయమైన విషయాన్ని తెలియజేయడంతో, వెంటనే అప్రమత్తమైన షీ టీం బృందం విద్యార్థినుల వివరాలను తెలుసుకొని, జిల్లా సి డబ్ల్యూ సి వారి సమక్షంలో, విద్యార్థినిల కుటుంబ సభ్యులకు బాల్యవివాహాలను చేయడం నేరమని అవగాహన కల్పించడంతో, చైతన్యవంతులైన తల్లిదండ్రులు బాల్య వివాహాలను నిలిపివేయడం జరిగింది. . షీ టీం సభ్యులు అవగాహన చేపట్టడంతో విశేష స్పందన వస్తుందని, షీ టీం బృంద సభ్యుల అవగాహన కార్యక్రమంలో సత్ఫలితాలు లభిస్తున్నాయని, ఈ విషయంపై షీ టీం బృంద సభ్యులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నిజామాబాదు లోని బోర్ గావ్ భూమా రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహార్ బిన్ హందన్ కుమారుడు జయద్ బిన్ తహార్ వివాహానికి టీపిసిసి అధ్యక్షులు

మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి హాజరై వారికి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారి వెంట మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, కో అప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న తదితరులు ఉన్నారు.

# నేటి అద్భుతమైన అనుభవం:...

**విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి మానసిక వైద్యులు డాక్టర్ అల్లాడి సురేష్....**




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అల్లాడి సురేష్




విద్యార్థికి బహుమతి అందజేస్తున్న మానసిక వైద్యులు డాక్టర్ అల్లాడి సురేష్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూలు టీచర్స్, ప్రిన్సిపాల్ %ఒ% కరస్పాండెంట్ అత్యధిక సంఖ్య లో, ఉత్సాహంగా పాల్గొని ట్రస్మా నిర్మల్ ఆధ్వర్యంలో జరిగిన స్ట్రెస్ మానేజ్మెంట్ పై అవగాహన సదస్సు ను మానసిక వైద్యులు డాక్టర్ అల్లాడి సురేష్, నిర్వహించడం జరిగింది విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఆలోచించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చెప్పే విషయాలు మన అభివృద్ధి కొరకు అని గ్రహించాలని జీవితంలో బాగుపడడానికి వారు చెప్పిన మాటలు మనకు ఎంతో ఉపయోగంగా ఉంటాయని వారు చెప్పిన మాటలను పెడచెవిన పెడితే భవిష్యత్తు అంధకారంగా ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు ఇలాంటి కార్యమం లో పాల్గొనాలన్న ఉత్సాహం నింపిన ఆర్గనైజింగ్ సభ్యులకు అభినందనలు తెలిపారు

# గోవిందరావుపేట గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పోరిక కిరణ్ కుమార్



గోవిందరావుపేట అమృత్ తెలంగాణ: ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధిని మీ గుమ్మం ముందు ఉంచుతానని బీఆర్ఎస్ పార్టీ గోవిందరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోరిక కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కిరణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా ఘన విజయం సాధించి ఆదర్శ గ్రామ పంచాయతీగా గోవిందరావు పేట గ్రామాన్ని తీర్చిదిద్దుతానని మాటిస్తునున్నారు. చదువుద్వారా నేను నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు పంచడం కోసం నిరంతరం శ్రమించానని, నా జీవితం తెరిచిన పుస్తకం, నా 20 ఏండ్లు విద్య వృత్తిలో ఏనాడు ఏ ఒక్క వ్యక్తిని కించపరిచి మాట్లాడిన, దుర్భశలు ఆడిన చరిత్ర నాకు లేదు. నా రాజకీయ ప్రవేశం జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు నాపై అవాకులు చెవాకులు పేలుస్తూ, తప్పుడు ఆరోపణలకు దిగడం సమంజసం కాదన్నారు. చేతనైతే రాజకీయరంగంలో నన్ను ఎదుర్కొని గెలిచినిలవండి కానీ చౌకబారు మాటలతో, దిగజారుడు మానుకోవాలి హితవు పలుకుతున్నను. గ్రామ అభివృద్ధి,బంగారు భవిష్యత్తు కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వాదించగలరని గ్రామ ప్రజలను కోరుతున్నాన్నారు. వేలాదిమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన నేను నా గ్రామానికి అభివృద్ధిని సాధించడమే నా ముందు న ఏకైక లక్ష్యమని అన్నారు. నూతనత్వం కోసం మార్పు కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు.

**అక్రమంగా దుకాణాలను మూసివేయాలని బెదిరించిన ఐదుగురిపై కేసు నమోదు.**
**చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరికి లేదు.**
**ఎలాంటి సమస్యలకైనా పోలీసుల దృష్టి లోకి తీసుకురావాలి.**
**ఇదే సంఘటనలో ఇరు వర్గాలపై కేసులు నమోదు.**
**ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు**
**మొదటి కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ. నిందితుడి వివరాలు 1) జంగిలి లస్మయ్య S/O లస్మయ్య.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం సిరి చల్మా గ్రామం నందు రాత్రి 8:30 గంటల సమయంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగిస్తున్న సమయంలో నిందితుడు జంగిలి లస్మయ్య అక్కడ ఉన్న వారిని కులం పేరుతో మరియు అంబేద్కర్ను దూషించడంతో నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు తెలియజేశారు. ఈ ఘటనపై ఈరోజు నిరసన వ్యక్తం చేస్తూ కొందరు వ్యక్తులు బలవంతంగా దుకాణాలకు చొరబడి అక్రమంగా వాటిని మూసి వేయడం జరిగింది. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు ఐదుగురిపై రెండవ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరికి లేదని, ఎలాంటి అవసరమైన డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల జీవన విధానాన్ని అడ్డంకులుగా అంతరాయం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ జెడ్పిటిసి
## పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి గండ్రత్ సుజాత



మాజీ జెడ్పిటిసి నల్ల వనిత రాజేశ్వర్ ని కాంగ్రెస్ పార్టీలోకి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోజరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ జెడ్పిటిసి నల్ల వనిత -రాజేశ్వర్ , వారితో పాటు ముఖ్య నాయకులు మోసిన్, దోసలి సంతోష్, కలగటు గంగన్న, సునీల్, ఎరా గంగన్న, రొడ్డ ప్రదీప్ తో పాటు దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి , గండ్రత్ సుజాతవారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు వరాల జల్లులకురిపించడంతో పటు,ఆరుగ్యారెంటీల అమలు, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు.

# ఏకగ్రీవమైన ఆరేపల్లి సర్పంచ్ బానోత్ కవిత ని సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నెరడిగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బానోత్ కవిత రవి మరియు వార్డు మెంబర్లుగా ఆడే సక్కు బాయి, జాదవ్ ప్రేమ్సింగ్, రాథోడ్ ప్రేమ్సింగ్, కోట్నాక్ భీంరావ్, కుంరం సునీత బాయి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు.

ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆశీర్వాదం తీసుకున్నారు.

# అగ్నిప్రమాదంలో కాలిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా కృషి చేస్తా**
**విద్యుత్ అధికారులకు ఫోన్ లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలు**



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గుడిహత్నూర్ మండలంలోని తోషం తాండ గ్రామానికి చెందిన జాదవ్ గేను గారి ఇండ్లు నిన్న షాట్ సర్క్యూట్ అయి ఇండ్లు మొత్తం కాలిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు.

# ఏకగ్రీవమైన రామమ్మపేట సర్పంచ్



పెబ్బేరు:అమృత్ తెలంగాణ: గ్రామానికి చెందిన పద్మమ్మ భర్త చిన్న రాయుడు రామమ్మపేట గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవమయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఏకగ్రీవ సర్పంచి పద్మమ్మను శాలువాలతో సన్మానించి అభినందించారు. రామమ్మపేట గ్రామం ఏకగ్రీవమైనందున తన ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలను ఇస్తానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామమ్మపేట గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, మధు, నాగేంద్రం, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, భాస్కర్ తోపాటు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే బొల్లంపల్లి అభివృద్ధి చేస్తా: సత్తూరి ప్రసాద్ గౌడ్




వెల్దండ : అమృత్ తెలంగాణ: అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని బొల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సత్తూరీ ప్రసాద్ గౌడ్ అన్నారు. ఆదివారం వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో గ్రామస్తులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ న్యాయం చేసే విధంగా పాలన చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి తోడ్పాటున అందిస్తా..



వెల్దండ :అమృత్ తెలంగాణ: వెల్దండ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తోడ్పాటునందిస్తానని వెల్దండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకట గౌడ్ అన్నారు. ఆదివారం వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని చొక్కనపెల్లి గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొక్కనపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించారు. అనంతరం వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ తదితర గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచిగా అవకాశం ఇస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రషీద్, పురుషోత్తం, హమీద్, కృష్ణ ముదిరాజ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గెలిపిస్తే? సేవకురాలిగా పని చేస్తా



కట్టంగూర్:అమృత్ తెలంగాణ: ఇస్మాయిల్ పల్లి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామానికి సేవకురాలిగా ప్రజలకు సేవలు అందిస్తానని సీపీఐ(ఎం) అభ్యర్థి పెంజర్ల సునీతసైదులు అన్నారు. ఆదివారం కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్నదని, ప్రజల పక్షాన ప్రభుత్వంతో పోరాడైన గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని అధికారం ఉన్న లేకున్నా పేదల ప్రక్షాన పోరాడుతుందని అన్నారు. ప్రచార కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మాద సైదులు,జాల ఆంజనేయులు, పెంజర్ల కృష్ణ, యన్నమల్ల ప్రవీణ్ కుమార్, రామ్ రెడ్డి, సందీప్ రెడ్డి, చెరుకు అర్జున్, చిలుకూరి ప్రవీణ్, చిలుకూరి సైదులు, చెరుకు మల్లయ్య, మెడబోయిన శేఖర్, మేడబోయిన ముసలయ్య, మెడబోయిన నరసింహ,పెంజర్ల దేవేందర్ బొడ్డుపల్లి నాగమ్మ,పెంజర్ల రాములమ్మ, చిలుకూరి జ్యోతి ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా?



సదాశివపేట :అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తొంట కిష్టయ్య ఆదివారం నాడు గ్రామంలోని వీధులన్నింటిలోనూ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అభివాదించారు. గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా తొంట కిష్టయ్య మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా నేను గ్రామంలో రేషన్ డీలర్‌గా ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నాను. గతంలో నా భార్య తొంట యాదమ్మ కిష్టయ్య ఎంపీటీసీగా ప్రజల ఆదరణతో మంచి సేవలు చేశారు. మా కుటుంబం ఎప్పుడూ ప్రజల మంచికే పని చేస్తోంది అని తెలిపారు. తాను ఎప్పుడూ ఎవరికీ అన్యాయం చేయలేదని, తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయం చేసానని అన్నారు. బాధపెట్టడం నా స్వభావం కాదు. గ్రామాభివృద్ధే నా లక్ష్యం. లక్ష్మారెడ్డి ముఖ్య అనుచరుడిగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డాను. వెల్టూరులోని ప్రతి ఓటరు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. వెల్టూరు అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని తాను కష్టపడి పనిచేస్తానని తొంట కిష్టయ్య హామీ ఇచ్చారు.

# సర్పంచ్‌గా గెలిపించండి..ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా



సదాశివపేట :అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలంలోని సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎండి సలావుద్దీన్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014 నుంచి ప్రజాసేవలో ఉన్నానని, ఆ సంవత్సరంలో కో–ఆప్షన్ మెంబర్‌గా ఐదు సంవత్సరాలు సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే 2019లో తన తల్లి రజియా బేగం సూరారం సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామంలో విశేష అభివృద్ధి పనులు జరిగాయని, దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. అభివృద్ధి ఒక వైపు, సంక్షేమ పథకాలు మరో వైపు ? రెండు దిశల్లో ప్రజలకు లాభం చేకూరేలా కృషి చేసామని చెప్పారు.జాతీయ రహదారి నుంచి సూరారం గ్రామం వరకు గుంతలతో నిండిపోయిన రహదారిని రూ. 2.40 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డుగా మార్చించామని, గ్రామంలోని ఇంటర్నల్ సీసీ రోడ్ల కోసం దాదాపు రూ. కోటి ఖర్చు చేశామని సలావుద్దీన్ వివరించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి, "నిండు మనసుతో కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి సహకారంతో సూరారం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను" అని కోరుకున్నారు.

# సాయిఈశ్వర చారి ఆత్మహత్య ప్రభుత్వాల హత్య



రాజన్న సిరిసిల్ల:అమృత్ తెలంగాణ: ఆత్మహత్యలు సరైన విధానం కాదని, పోరాడి సాధించుకోవాలి.. సాయి ఈశ్వర చారి ఆత్మహత్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన హత్య అని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సిరిసిల్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈశ్వర చారి హత్యతోనైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో 42 శాతం బీసీ బిల్లు ప్రవేశపెట్టాలనీ వారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో శ్రీకాంత్ చారి ఇప్పుడు బీసీల హక్కుల సాధన కొరకు సాయి ఈశ్వర చారి గారు అమరత్వం పొందడం చాలా బాధాకరమని ఏది ఏమైనా పోరాటాల ద్వారానే మన సమస్యలు పరిష్కరించుకోవాలని ఆత్మ హత్యలు చేసుకోవడం సరియైన విధానం కాదన్నారు. ఏది ఏమైనా బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించడం చాలా దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పంతం రవి బొజ్జ కనకయ్య బుర్ర మల్లేశం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణు సోమ నాగరాజు రజని సాగరు శ్రావణపల్లి రాకేష్ గుండ్రేటి రాజు సబ్బని రాకేష్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసుల చెక్ పోస్ట్ వద్ద శనివారం అర్ధరాత్రి హనుమకొండ నుండి హుస్నాబాద్ కు వెళ్తున్న చేపల లారీ వేగంగా వచ్చి పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేగంగా వచ్చిన చేపల లారీ భారీ కేడ్ల తో పాటు పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో 200 మీటర్ల దూరంలో పంట పొలాలంలో పోలీస్ వాహనం, లారీ రోడ్డుపై పడింది. చెక్ పోస్ట్ వద్ద నిలిపి ఉన్న పోలీస్ వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.లారీ డ్రైవర్, క్లీనర్ కు స్వల్ప గాయాలు కావడంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసీబీ సదానంద ,సిఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి వివరాలను సేకరించారు . భారీ క్రేన్ సహాయంతో పోలీసు వాహనాన్ని, చేపల లారీని బయటకు తీశారు. అతివేగంగా ప్రమాదకరంగా లారీని నడిపి పోలీసు వాహనాన్ని ఢీకొట్టిన డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఫిట్స్ తో బాధ పడుతున్న మహిళ

## నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళిన సామజిక సేవకుడు డాక్టర్ సాప పండరి: సర్పంచ్ వరిలో ఉన్న సాప పండరి ప్రచారం తర్వాత: పేదల ప్రాణాలే ముఖ్యం అంటూ ముందుకు రావడం సంతోషించదగ్గ విషయం అత్యవసర విభాగంలో వైద్యం అందించిన ప్రభుత్వ వైద్యులు:

నిర్మల్ కుబీర్ డిసెంబర్ 7 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామానికి చెందిన కోలేవార్ సావిత్ర విట్టల్, కూతురు మౌనికను గత 8 సంవత్సరాల క్రితం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం నీల గ్రామానికి చెందిన మేడి సాయినాథ్, కు ఇచ్చి వివాహం చేశారు. గత 2 నెలల నుండి అప్పటికప్పుడు పిట్స్ తో బాధ పడుతుండడంతో సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి, దృష్టికి తల్లిదండ్రులు తీసుకరగా,వెంటనే స్పందించి వారిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా,వైద్యులు పట్టించుకొని CT SCAN మరియు వివిధ మెడికల్ పరీక్షలు,అబ్జర్వేషన్ చేసి ప్రస్తుతం అమ్మాయికి అన్ని నార్మల్గా ఉన్నాయి అని, మెడిసిన్ ఇచ్చి, నెల రోజుల తర్వాత మళ్ళీ రావాలని వైద్యులు సూచించారు. చలికాలంలో దీని యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందని, నిండుగా వస్త్రధారణ చేయడమే కాకుండా, వేడిగా ఉన్న ప్రాంతంలో ఉండాలని వైద్యులు సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో స్థానిక ఎన్నికల సందర్భంగా సర్పంచ్ బరిలో ఉన్న వారు ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారాలు చేసుకుంటూ ఉంటే, డాక్టర్ సాప పండరి మాత్రం సామాన్యుల ప్రాణాలు ముఖ్యమని అనడం ఎంతో సంతోషకరమని గ్రామస్తులు అభినందించారు




ఫిట్స్ తో బాధపడుతున్న మౌనికకు అండగా నిలిచిన సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ సాప పండరి,

# శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు అధ్యక్షునిగా శివకుమార్

అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 07:శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వాడకట్టు సంఘ అధ్యక్షునిగా చిలమంతుల శివకుమార్ ని ఏకగ్రీవంగా ఆదివారం సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ సభ్యుల నిర్ణయం ప్రకారం సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం శివకుమార్ అతని కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాను కార్యదర్శిగా గుండ శివకుమార్ కోశాధికారిగా తాటిపాముల రాజేష్ నియమించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బండారి సదాశివకుమార్, తాటిపాముల నాగలక్ష్మి, పార్టీ చిట్టిమెల్లి శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 'ప్రజా భద్రతలో హోం గార్డులది కీలక పాత్ర. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 07:ప్రజల భద్రతను కాపాడడంలో హోంగార్డులది కీలక పాత్ర అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరేడ్ లో ఎస్పీ అశోక్ పాల్గొన్నారు. ట్రాఫిక్, ఎన్నికలు, నైట్ పెట్రోలింగ్, నేర నిరోధం,విపత్తు నిర్వహణలో హోం గార్డుల పాత్ర కీలకమని ఆయన అన్నారు.కళాబృందం అవగాహన కార్యక్రమాలను అభినందించారు. హోం గార్డుల సంక్షేమం కోసం భత్యాల పెంపు,బీమా, రెయిన్ కోట్లు, జాకెట్లు పంపిణీ చేశారు.ఉత్తమ సిబ్బందికి బహుమతులు అందజేశారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్పాల బిఆర్ఎస్ మాజీ సర్పంచ్, గ్రామ పటేళ్లు, గుత్పాల గ్రామస్తులు

## బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు పెరుగుతోంది గుత్పాల గ్రామం నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్?? ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, "అధికార పార్టీతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన, అభివృద్ధి పట్ల కట్టుబాటు చూసే ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి వస్తున్నారు" అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలతో గ్రామాలకు ప్రయోజనం ఏమీ లేదని, అభివృద్ధి వేగంగా కొనసాగేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని స్పష్టం చేశారు?? కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ ఓడేపల్లి నరేందర్, భీం రావు పటేల్, లింగంపల్లి సురేష్, కొండా రాజేందర్, గస్కాంటి కిష్టయ్యా, ఉద్గుల పెద్ద గంగయ్య, లస్మన్న, లింగయ్య, గోదం జుగేందర్, గోదం లక్ష్మణ్, ఉయికే నాగో రావు, గోదం మంతు, పేందుర్ గణపతి తదితరులు ఉన్నారు



# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



రాజన్న సిరిసిల్ల: అమృత్ తెలంగాణ: స్వేచ్ఛాయుతంగా, శాంతియుతంగా పంచాయతీ ఎన్నికలు జరిగేందుకు,ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల,ఎన్నికల నియమవళిపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు పోలీసు యంత్రాంగం గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకం అవుతూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. పలు గ్రామాలు తనిఖీలు చేసిన ఆయన మాట్లాడుతూ..ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో మూడు విడతల్లో గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంత,శాంతియుత వాతావరణంలో,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,ప్రజలు భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛయూత వాతావరణంలో వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలను శాంతియుత వాతావరణం నిర్వహించేందుకు 800 మంది పోలీస్ సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన, రెచ్చగొట్టే మాటాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.

## శబ్ద కాలుష్యంతో గ్రామస్తులు ఆందోళన



సదాశివ నగర్: అమృత్ తెలంగాణ: మండలంలోని లింగంపల్లి జనగామ కరడ్ పల్లి గ్రామాల మధ్య తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశారు. ఇందులో రకరకాల కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ వల్ల జనగాం కరడ్ పల్లి లింగం పల్లి గ్రామాలలో శ్రద్ధ కాలుష్యం భరించలేకపోతున్నామని గ్రామస్తులు తెలిపారు. పచ్చని పల్లెల్లో శబ్ద కాలుష్యము ప్రస్తుతం దుర్వాసన ప్రారంభం కాలేదు. ఇప్పుడే శబ్ద కాలుష్యంతో గ్రామస్తులకు కంటిమీద నిద్ర లేకుండా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శబ్ద కాలుష్యాన్ని నివారించాలని కోరుతున్నారు ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్తులో ఎలా ఉఃటుందో అని ఆందోళన చెందుతున్నారు. పచ్చని పల్లెల్లో ప్రజలు నివసిస్తారా లేకుంటే గ్రామాలు కాలి చేసి దూరపాంతలకు వెళ్తారని ఆందోళన చెందుతున్నారు.

## ఇశ్రీతాబాద్‌లో ఇంటింటి ప్రచారం



సదాశివపేట :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం భాగంగా ఆదివారం సదాశివపేట మండలంలోని ఇశ్రీతాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బలరాం అనిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజలను కలిసిన ఆమె, ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా బలరాం అనిత మాట్లాడుతూ?ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇశ్రీతాబాద్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే బాధ్యతను తనపై ఉంచాలని, గెలుపు సాధించిన పక్షంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి పనులను చేపడతానని ఆమె పేర్కొన్నారు.

## ఉందామా..తప్పుకొందామా!



మల్హర్ రావు.:అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు పోటీలో ఉందామా..తప్పుకొందామా అంటూ సందిగ్ధంలో పడ్డారు.మూడవ విడత ఎన్నికల్లో భాగంగా మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పెద్ద ఎత్తున ఆశావహులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరించుకోవడానికి ఈనెల 9వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు సమయం ఉంది.దీంతో సర్పంచ్ పదవిలో కూర్చుందామనుకునే వారు పోటీ చేస్తున్న మిగతా అభ్యర్థులను బుజ్జగిస్తున్నారు. కొంతమంది నాయానో బయానో ఇచ్చి ప్రత్యర్థులతో బేరసా రాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు పోటీలో ఉందామా..తప్పుకొందామా అనే డైలమాలో పడ్డారు.నామినేషన్ ఉపసంహరణకు ఎన్నికల సంఘం ప్రత్యేక గైడ్లైన్స్ జారీ చేసింది.అభ్యర్థి సంబంధిత రిటర్నింగ్ అధికారికి ప్రత్యేక ఫార్మాట్లో దరఖాస్తు అందించాలి.తానే స్వచ్ఛందంగా నామినేషన్ ఉపసంహరించుకుటున్నానని ఎలాంటి బెదిరింపులు, ఒత్తిళ్లు, డబ్బు ప్రలోభాలు లేవని స్వీయ ధ్రువీకరణ ఇవ్వాలి.రిటర్నింగ్ అధికారి దానికి సంతృప్తి చెందినట్లయితే నామినేషన్ ఉపసంహరణచెల్లుబాటు అవుతుంది.ఈ ప్రక్రియ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తులను అధికారులు ప్రకటిస్తారు

## నిజాయితీగా ఓటేయ్యాలి.!

మల్హర్ రావు:అమృత్ తెలంగాణ: ప్రజాస్వామ్యంలో ఎవరు,ఎవరికైనా ఓటు వేసే హక్కు ఉందని,గ్రామాల్లో నివసించే వారు అలాంటి ఓటును ఓ మంచి నాయకులకు వేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని,ఓటును డబ్బుకు అమ్ముకోకుండా నిజాయితీగా వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని యైనైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం దారి తప్పిందని,ఎన్నికల్లో గెలవాలన్నా ఉద్దేశంతో మంచిని మరిచి ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేం దుకు ఇప్పటి నుంచే పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు.ఇలాంటి అంశాలపై అధికారులు ఓటర్లను చైతన్య పర్చి నోటుకు ఓటును అమ్ముకుంటే జరిగే పరిణామాలపై ఓటర్లకు వివరిస్తే మంచి నాయకునికి ఓటు వేసే అవకాశం ఉందన్నారు.ఆ దిశగా అధికారులు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తే భావితరాలకు మార్గం చూపిన వారుగా నిలిచిపోతారన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని.ఓటు మనతో పాటు మన గ్రామాన్ని అభివృద్ధి చేసే ఒక వజ్రాయుధం లాంటిదన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షణకు ఉద్యమించాలి

మిరుదొడ్డి:అమృత్ తెలంగాణ: భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ చేపట్టిన భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమం ఆదివారం మండల కేందమైన భూంపల్లి అక్బర్ పేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లనే దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అన్ని రంగాలలో సామాజిక న్యాయం అమలులోకి వచ్చిందన్నారు. సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని జీర్ణించుకోలేని మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. అనంతరం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. 76వ భారత రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమం చెపట్టమన్నారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తాడెం కృష్ణ, జిడిపల్లి రవి,కమటం వెంకటస్వామి,సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

## ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

## బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్సను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




## ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com